నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 1 ఏప్రిల్ 2023



కొనగట్టుపల్లికి రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని కొనగట్టుపల్లి గ్రామానికి సోషల్ సెక్యూరిటీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా సర్పంచ్ మానస బసిరెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో ధనంజయ గౌడ్, సల్లోనిపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీ అవార్డు గ్రామానికి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



బీసీ జనగణన ఏదీ ?

- మండల కమిషన్ సిఫారసులు బుట్టదాఖలు
- చేయూత లేక నిర్వీర్యంలో యువత
- రాజకీయాలలోనూ.. అవకాశాలు కరువు
- బీసీ గణన చేయాల్సిందే..
- మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు

బీసీలకు రాజకీయ ఆర్థిక రంగాలల్లో సమాన అవకాశాలు కల్పించడానికి బీసీ గణన చేయాలని మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని ప్రజాసంఘాల వారు కోరుతున్నారు. బీసీల హక్కులను కాలరాయడాని కోసమే జనాభా లెక్కలు చేయడం లేదన్న ఆరోప ణలున్నాయి. ముఖ్యంగా రాజకీయంగా బీసీలకు ఎటువంటి అవకాశాలు రావడం లేదని జనరల్ కోటాలో పోటీ చేసినా... పెత్తందారి చేతుల్లో ఓడిపోవాల్సి వస్తోంది. అందుకే ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి. ఎవరు ఎంత జనాభా ఉన్నారో వారి అన్ని అవకాశాలు కల్పించాలన్నది అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూత్రం.మేజార్టీ సమాజిక వర్గంగా ఉన్న బీసీలను రాజకీయంగా అనగదొక్కడానికి పాలకులు పడరాని పాట్లు పడుతున్నారు.బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగితే... పుట్టగతులు ఉండవన్న కారణంతో వారిని ఎదగకుండా అడ్డుకుంటున్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయకపోవడంతో జనాభాలో సగం శాతంగా ఉన్న బీసీలకు ఏరంగంలోనూ... సమాన వాట లభించడం లేదు.



(ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 14 నియోజకవర్గాలంటే 7 మంది ఎమ్మెల్యేలు ఉండాలి. ఒక శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య యాదవ్, జైపాల్‌యాదవ్‌లు మాత్రమే బీసీలున్నారు. మిగితా వారంతా పెత్తందారీ వర్గాలకు చెందిన వారే. రెండు ఎంపీ సీట్లలో ఒక జనరల్ అయితే మరోటి ఎస్సీకి కేటాయించారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీల,సర్పంచులు చివరికి వార్డు మెంబర్లను సైతం బీసీలకు కెటాయింపుల్లేవు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐదు మందికి ఒకరైనా బీసీలు లేకపోవడం విచారకరం. ప్రభుత్వం చేత నామినేటెడ్ పోస్టులేవీ బీసీలకు ఇవ్వడం లేదు.బీసీలకు ప్రత్యేకంగా రిజర్వు స్థానాలే లేవు.దీంతో రాజకీయంగా ఆర్థికంగా రాణించలేక పోతున్నారు. బీసీల పట్ల వివక్ష ఎలా చూపుతున్నారోపై పదువుల కెటాయింపుల బట్టి మనకు తెలుస్తోంది.

ప్రభుత్వం నుంచి స్పందన కరువు

బీసీలంటేనే పాలకులు వివక్ష చూపుతున్నారు. ముఖ్యంగా బీసీల గణన చేస్తే... అన్ని రంగాలలో వీరికి బడ్జెట్‌తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలి వస్తోంది. అందుకే ఆదిశగా పాలకులు స్పందించడం లేదు. ముఖ్యంగా బీసీలు ఆర్థికంగా ఎదగడానికి మండల మీషన్ అనేక సిఫారసులు చేసింది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కమిషన్ ఏర్పాటుతో పాటు బీసీ గణన చేయాలని ప్రజా సంఘాలు కోరారు.

బీసీలు నాయకులకు చేయూత కరువు

ఉమ్మడి జిల్లాలో బీసీ నాయకులు అనేకం ఉన్నారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా వున్న వారికంటే చిత్త శుద్ధితో పనిచేస్తారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పని సరిగ్గా లేదనే చర్చ ఉంది. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నిస్వార్థంగా పనిచేసిన సీనియర్ నాయకులు బాలాజీ సింగ్ ఠాగూర్ ఉన్నారు. ఈయనకు ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే... ఇక్కడ టీఆర్ఎస్ గెలుపుఖాయమని చెప్పవచ్చు. నాగర్‌కర్నూల్‌లో శ్రీనివాస్‌యాదవ్, కొండమణెమ్మ, నగేష్, పోలదాస్ రాములు, అచ్చంపేట నుండి పెబ్బేటి నిరంజన్, జడ్చర్ల నుంచి ఎర్రశేఖర్, మహబూబ్‌నగర్ నుంచి సంజీవ్‌ముధిరాజ్, ఎన్‌పి వెంకటేష్, మక్తల్ నుంంచి శ్రీహరి, వనపర్తి నుంచి శివసేనారెడ్డి, ఇలా అనేక మంది మెరికలాంటి బీసీ నాయకులు ఉన్నారు. ఆయా పార్టీలు వీరికి అవకాశం కల్పిస్తే... గెలుపు అతిసునాయం.

ముగిసిన జడ్చర్ల బార్ కౌన్సిల్ ఎన్నిక

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది విశ్వేశ్వర ఎన్ని కయ్యారు. శుక్రవారం జడ్చర్ల జూనియర్ సివిల్ కోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా విశ్వేశ్వర్ శ్రీనివాస్ గౌడ్ పోటీ పడగా 53 ఓట్లతో విశ్వేశ్వర్ గెలిచినట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. ప్రధాన కార్యదర్శిగా నీరడి శివకుమార్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. గ్రంథాలయ కార్యదర్శిగా నర్సింలు ఉపాధ్యక్షులుగా శంకరాచారి కార్యదర్శిగా ఎస్.రాములు సాంస్కృతిక కార్యదర్శిగా అమినోదిన్ , కొంత మందిని ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

' పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి చేసుకుందాం '



నవ తెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీ పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకునేందుకు అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్లని కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన జడ్చర్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే జడ్చర్ల పట్టణ రూపు రేఖలే మారిపోయాయని అన్నారు. విశాలమైన రోడ్లు, కాలనీలకు సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగైందన్నారు. ప్రజలకు ఆహ్లాదం పంచేలా పట్టణంలో పార్కులను అభివృద్ధి చేశామన్నారు. అన్ని రంగాల్లో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధిని గమనించాలని, పనిచేసే ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం నుండి మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు.అంతకు ముందు కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం జడ్చర్ల మున్సిపాలిటీ కొత్త ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించి రూ. 18.45 కోట్లతో రూపొందించిన మున్సిపల్ బడ్జెట్ అంచనాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక వాటి కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులందజేత

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన 160కళ్యాణ లక్ష్మిషాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఇక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ వంటిపథకాలనుప్రవేశ పెట్టారని తెలిపారు.ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ యొక్క ఆశయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,గండీడ్ మహమ్మదాబాద్ మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, బిక్షపతి,ఎమ్మార్వో జ్యోతి ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,మహమ్మదాబాద్ ఎమ్మార్వో ఆంజనేయులు, ఆర్ఐ రాఘవేందర్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,రమేష్ రెడ్డి,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థను ప్రభావితం చేస్తున్న బీజేపీ : కాంగ్రెస్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అందరికీ ఒకే న్యాయం చెప్పే న్యాయవ్యవస్థను బీజేపీ ప్రభుత్వం ప్రభావితం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేస్తూ పార్లమెంటరీ కార్యదర్శి తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అనేక రూపాలలో ఆందోళన చేస్తుందని తెలిపారు. దేశంలో అనాగరిక నిర్బంధ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రం కొల్లార్ జిల్లా ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజల సంపదను కార్పొరేట్ వ్యక్తులకు బిజెపి ప్రభుత్వం దార దత్తత చేస్తుందని ఆరోపించారని, నిరం మోడీ లలిత్ మోడీ లాంటి వారి కి నరేంద్ర మోడీ ప్రభుత్వం మద్దతు ఉందని అన్నారే తప్ప మోడీలందరూ దొంగలు అనలేదని గుర్తు చేశారు. ఇప్పటికి ఆ వీడియోలు ఇంటర్నెట్ లో ఉన్నాయని ఎవరైనా చూసుకోవచ్చు అని తెలిపారు. కానీ సురేష్ మోడీ గుజరాత్ రాష్ట్రంలో ఫిర్యాదు చేసి కేసు వేశారని తెలిపారు. అప్పటి న్యాయమూర్తి ఆయన ఒక రాష్ట్రంలో ప్రసంగిస్తే ఇక్కడెందుకు కేసు పెట్టారని బహిరంగంగా ప్రశ్నించిన విషయం గుర్తు చేశారు. కొంతకాలం హైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్న ఆ వ్యక్తి 2021 లో విచారణ మొదలు పెట్టారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం న్యాయమూర్తులపై ఒత్తిడి తీసుకొచ్చి 2023 ఫిబ్రవరి 7వ తేదీన పార్లమెంటులో ఆదానిపై చర్చ జరగకుండా ఉండడానికి 123 పేజీల తీర్పును ఇస్తూ రాహుల్ గాంధీ సభ్యతని రద్దు చేయడం అన్యాయమని ఆరోపించారు. శిక్ష వేసిన ఆ ఆ న్యాయస్థానమే పెనాల్టీతో జైలుకి పంపకుండా తీర్పు రిజర్వ్ చేసిన విషయం గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ఆగమేఘాల పైన బిజెపి ప్రభుత్వం ఈ దుశ్చర్యానికి పాల్పడ్డాడని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహిళా విభాగం అధ్యక్షురాలు యశోద మీడియా కన్వీనర్ బెనహర్ సాయిబాబా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందినకాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ సుల్తానమ్మ భర్తగడ్డి గోపుల కుర్మయ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలిసిన కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మృతుని కుటుంబానికి 50,000 రూపాయలను నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాల పేరు అందజేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నందుకు కుటుంబ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా మైనార్టీ అధ్యక్షులు ఎండి .బాలపీరు కొల్లాపూర్ తాలూకా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎండి. సయ్యద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గులాం రసూల్ , పాపి రెడ్డి దండు చంద్రయ్య , మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫతేపూర్ మైసమ్మ వద్ద సకల సౌకర్యాలు : మంత్రి



మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయమైన ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పర్యాటక, అటవీ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి నవాబ్ పేట మండలం కాకర్లపాడు గ్రామ పరిధిలోని ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పరిశీలించారు. ఇన్నాళ్లుగా మైసమ్మ ఆలయం చుట్టూ అటవీ శాఖ ఆధ్వర్యంలో భూమి ఉండటం వల్ల ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లేకుండా పోయిందని మంత్రి తెలిపారు. అటవీ శాఖ అధికారులతో ఈ అంశంపై పలు దఫాలు చర్చించి వెంకటాపూర్ వద్ద 24 ఎకరాల భూమిని అటవీ శాఖకు అందించి... మైసమ్మ వద్ద 6.5 ఎకరాల భూమిని అటవీ శాఖ నుంచి దేవాదాయ శాఖకు స్వాధీనం చేశామన్నారు. ఇకపై అటవీ శాఖ అధికారులు, సిబ్బంది దేవాదాయ శాఖ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అటవీ శాఖ నుంచి సేకరించిన ఆరున్నర ఎకరాల భూమిలో దేవాలయం అవసరాలకు, భక్తుల సౌకర్యాలకు అనుగుణంగా వివిధ నిర్మాణాలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం 6 అంతస్తులో బడ్జెట్ హోటల్ నిర్మిస్తామని, సుమారు 1200 మంది ఒకేసారి వసతి సౌకర్యంతో పూజలు నిర్వహించుకునేందుకు వసతి గృహాలను తీర్చిదిద్దుతామన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ఉన్న తరహాలో భక్తుల సౌకర్యార్థం షెడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుమారు 50 బ్లాకుల్లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ఆలయం ఎదుట ఉన్న స్థలంలో విశాలమైన షెడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రవేశ ద్వారం వద్ద ఆకట్టుకునేలా సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక దేవాలయాలు, పుణ్యక్షేత్రాలకు సీఎం కేసీఆర్ ఎంతో ప్రాముఖ్యత నుంచి అద్భుతంగా తీర్చిదిద్దారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మన్నెంకొండ కురుమూర్తి దేవాలయాల తరహాలో ఫతేపూర్ మైసమ్మ దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఫతేపూర్ మైసమ్మ వద్ద సకల సౌకర్యాలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ ఎండి మనోహర్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పర్యటక శాఖ అధికారి యు వెంకటేశ్వర్లు, ఎంపీపీ అనంతయ్య జడ్పిటిసి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నరసింహులు, అధికారులు ఉన్నారు.

ఆర్ఎస్ఎస్,బీజేపీ దుండగులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్, వ్యకాస



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం వింజమూరు గ్రామంలో ఈ నెల 28న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టింది అదే గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ బిజెపి కార్యకర్తలేనని తక్షణమే ఆ దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి స్కైలాబ్ బాబు, ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. కాలబెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి మతోన్మాద దుండగులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముసుగు ధరించి ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి గ్రామ ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసిన ఆ దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. కేవీపీఎస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీగా ఏర్పడిన ప్రతినిధి బందం గ్రామాన్ని సందర్శించి జరిగిన ఘాతుకాన్ని గ్రామ ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కాలబెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి మతోన్మాద దుండగులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ దుండగులను తక్షణమే అరెస్టు చేయకపోతే చలో ఇంజమూరు కార్యక్రమం దళితుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడానికి బలమైన కారణం ఆ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నెలకొల్పడం జీర్ణించుకోలేక ఆర్ఎస్ఎస్,బీజేపీ శక్తులు కుట్రపన్నాయని దళితుల ఎదుగుదలను ఓర్వలేకే అర్ధరాత్రి అంబేద్కర్‌కి నిప్పు పెట్టారని విమర్శించారు. దళితులు బలహీన వర్గాల పేదలను కలుసుకొని వివరాల అడగగా ఇప్పుడు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులే గతంలో దళిత వాడలపై దళిత యువకుల ఇండ్లలో జొరబడి దాడులు చేశారని చెప్పారు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణకు సిద్ధమై ముసుగు ధరించిఉన్న





అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడం ఎమ్మెల్యే ను కూడా అవమానించడమేనని చెప్పారు. ఈ మధ్యకాలంలో గ్రామంలో ఆర్ఎస్ఎస్ బీజేపీ అరాచకశక్తిగా ఊర్లోకి ప్రవేశించాక ఈ ఘటనలు పెట్రేగిపోతున్నాయని వారు ఆరోపించారు. ఈ ఘటనకు పాల్పడ్డ దుండగులపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు లేనట్లయితే త్వరలో చలో ఇంజమూరు కార్యక్రమంకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఇది నిజ నిర్ధారణ కమిటీ బృందంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు అంకిళ్ల రఘునాథ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కావలి పరశురాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, సీఐటీయూ మండల కార్యదర్శి తిరుమలయ్య,కేవీపీఎస్ నాయకులు వేణు, శ్రీను, హనుమంతు, పాండు, మొగులయ్య, రమేష్, కనకరాజు, మహేందర్, కృష్ణ, శ్రీశైలం, వీరాంజనేయులు, రాజేందర్, వ్యకాస నాయకులు హన్మంతు, ఖాదర్ పాల్గొన్నారు.

నాడు గలగల.. నేడు వెలవెల ?

- నాడు... జనంతో గలగల
- నేడు జనం లేక వెలవెలబోతున్న మండల అభివృద్ధి కార్యాలయం
- మిషన్ భగీరథ రావటంతో నీటి సమస్య మిల్

గతంలో ప్రజలతో గలగల నడుస్తున్న ఎంపీపీ కార్యాలయం నేడు ప్రజలు రాకపోవడంతో వెలవెలబోతుంది.గతంలో గ్రామాలలో తాగునీటి సమస్య. విద్యుత్ సమస్య .పెన్షన్ల సమస్య పలు సమస్యల పైన ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగేవారు. నేడు అంతా ఆన్‌లైన్ కావడంతో ఆఫీసుకు వచ్చే వారే లేరు. అధికారులు మాత్రం వస్తున్నారు వెళ్తున్నారు.అధికారులు సర్పంచులకు ఎంపీటీసీలకు గ్రామ కార్యదర్శులకు వాట్సప్ సమాచారం ఇవ్వటంతో సర్పంచులు. ఎంపీటీసీలు కూడా ఆఫీసుకు రావడం లేదు.గతంలో తాగునీటి కోసం తంటాలు పడతున్నారు.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు గిరిజన తండాల నుంచి తాగునీటి కోసం పెన్షన్లు బ్యాంకు లోన్లు గృహ నిర్మాణం సీసీ రోడ్లు పలు పనుల కోసం ప్రజలు నిత్యం ఆఫీస్ చుట్టూ వచ్చేవారు. నేడు అంతా ఆన్లైన్ కావడంతో ప్రజలు ఆయా గ్రామాలలోనే గ్రామ కార్యదర్శులు. సర్పంచుల .సమక్షంలోనే సమస్యలు పరిష్కారం కావడంతో అభివృద్ధి కార్యాలయానికి ప్రజలు రావడం లేదు సెల్ఫోన్లో వాట్సాప్ ఉండడంతో అందరూ వాట్సాప్ లో చూసుకొని సమాచారాలు తెలుసుకోవడమే తప్ప ఆఫీసుకు రావడంలేదని తెలుస్తోంది.



సమస్యలు పరిష్కరిస్తున్నాం : ఎంపీడీవో కృష్ణారావు

ప్రస్తుతం ప్రభుత్వం అంతా ఆన్‌లైన్ చేయటంతో గ్రామ కార్యదర్శి సర్పంచులు కలిసి గ్రామాలలోనే సమస్యలు పరిష్కరిస్తున్నాం. మిగిలిన సమస్యలన్నీ గ్రామ కార్యదర్శి ఆఫీసుకు వచ్చి ఆన్‌లైన్ చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడోద్దు.

ఐక్యత ఆధ్వర్యంలో అభివృద్ధి

- ఐక్యఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి సాదిద్దామని,విద్యవైద్యం ఉచితంగా అందించడంలో ప్రభుత్వం ప్రముఖ పాత్ర పోషించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని గొల్లోనిపల్లి, మర్రిగుంత తాండ పెరుమాళ్ల కుంట తండాలలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కలియ తిరిగారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా పలు అభివృద్ధి పనులను ఆయన సందర్శించారు. మరికొన్నిటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగాని బిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం మనదొక్కటేనని గుర్తు చేసుకున్నారు. ఇటువంటి దేశంలో పుట్టడం గర్వకారణంగా బావిస్తున్నాని అందుకే ఈదేశ ప్రజలకోసం నా శేష జీవితం దారబోస్తున్నానని తెలిపారు. గ్రామీణ జీవిత సముదాయంగా ఉన్న పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్టుగా బావించవల్సి వస్తోందన్నారు. అందుకే మొదట గ్రామీణ ప్రాంతంలో ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. దేశంలో అత్యధికంగా వెనబడిన వారు చెంచులని అందులో భర్త చనిపోయి ఇద్దరు పిల్లలతో తాను గుడిసెలో ఉండటాన్ని చూడలేకనే ఐక్యత ఫౌండేషన్ ద్వారా చెంచు మహిళకు పక్కా ఇళ్ల నిర్మించి ఇచ్చానని గుర్తు చేశారు. మా ఫౌండేషన్ ద్వారా ముందు సామాజికంగా వెనకబడిన వారికే పెద్దపీట వేస్తామని ఆయన బరోసా ఇచ్చారు. గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. మైసమ్మ పలుగు తండాలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం కోసం పనులు మొదలు పెట్టారు. మట్టి రోడ్డును వేయడం ప్రారంబించారు. పెరుమాళ్ల మట్టి రోడ్డు పనులు పూర్తి కావడంతో గ్రామస్తులతో కలిసి ఆయన రోడ్డును ప్రారంబించామన్నారు. అత్యంత దనిక దేశమైన అమెరికా నుండి వచ్చి ఇక్కడ వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. విద్య, వైద్యంతో పాటు రైతులు,నిరుద్యోగుల కోసం మా సంస్థ ఐక్యత ఫైండేషన్ కృషి చేస్తుందన్నారు. మునుముందు వినూత్న పథకాలకు శ్రీకారం చూడతానని ఆయన బరోసా ఇచ్చారు. ప్రజలు నావెన్నంటి ఉన్నంత కాలం నేను ప్రజల కోసం పనిచేస్తానని ఆయన దీమా వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలి

- వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి
- గాంధీ రోడ్డు స్కూల్లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులకు పదోతరగతి, ఇంటర్మీడియట్ ఎంతో కీలకదశ అని, వీటిలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా విద్యార్థులు ఐఎఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతస్థానాలకు చేరుకొని సమాజానికి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో విద్యాభివృద్ధి కోసం తనవంతు సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రబ్, వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. వాజిద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆనంద్ నాయక్, మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షుడు మహేందర్ జీ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు గడ్డం యాదన్న, నాయకులు రఘు రెడ్డి. అభిలాష్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా పది పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెతంతంతంతంతంతంతక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. సోమ వారం నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షల నిర్వహణకు సంబంధించి వెబ్ ఎక్స్ వర్చువల్ మీటింగ్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎట్టి పరిస్థితుల్లో మాస్ కాపీ (మాల్ ప్రాక్టీస్) జరగడానికి తావు ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రా లలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా ల్సిందిగా కోరారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పని చేసే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఏ ఒక్కరికి, పరిస్థితుల్లో కూడా సెల్ ఫోన్ అనుమతించరాదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ప్రతి ఒక్కరూ సంబంధిత అధికారి జారీచేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా ధరించాలని సూచించారు.పరీక్షా కేంద్రానికి వస్తున్న విద్యార్థులు, విద్యార్థినులను వేరువేరుగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటూ పరీక్ష గదులలో సరైన వెలుతురు గాలి , బెంచీలు ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పూర్తి బాధ్యత సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌దే అన్నారు. ఈ వర్చువల్ మీటింగులో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, ఎమ్మార్వోలు, ఎండీవోలు, ఎంఈవోలు పరీక్షా నిర్వహించే చీఫ్ సూపర్డెంట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీలను అభినందించిన మంత్రి



వనపర్తి : ఎమ్మెల్యే కోటాలో ఇటీవల ఎమ్మెల్సీలుగా ఎన్నికై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన చల్లా వెంకట్రామ్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్య , నవీన్ కుమార్ లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఛాంబర్లో ఎమ్మెల్సీ నన్ను కలిసిన మంత్రి నిరంజన్ రెడ్డివారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్సీలుగా బాధ్యతలను నిర్వర్తిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారికి మంత్రి సూచించారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా చెవ్వ మోహన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం వనపర్తి బార్ అసోసియేషన్ లో జరిగిన ఓటింగ్ లో పలువురు న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారత్ అసోసియేషన్ మిగతా పదవులు ఏకగ్రీవం కాగా అధ్యక్ష పదవీ కోసం న్యాయవాదులు మున్నూరు రవీందర్, చెవ్వ మోహన్ కుమార్ యాదవ్‌లు పోటీపడ్డారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 147 మంది న్యాయవాదులు సభ్యత్వం పొంది ఉండగా మున్నూరు రవీందర్ కు 40 ఓట్లు రాగా చెవ్వ మోహన్ కుమార్ యాదవ్ కు 92 ఓట్లు వచ్చాయి. దీంతో 52 ఓట్ల తేడాతో చెవ్వ మోహన్ కుమార్ యాదవ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు డీ. అశోక్ రావు, వెంకటరమణలు తెలిపారు. పెద్దమందడి మండలం జగత్‌పల్లికి చెందిన మోహన్ యాదవ్ జగత్ పల్లి గ్రామానికి గతంలో సర్పంచ్‌గా చేసి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ప్రస్తుతం నోటరీగా ప్రాధాన్యత సంతరించుకున్నారు.వనపర్తి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వనపర్తి కోర్టు హాల్లో మోహన్ యాదవ్‌ను సహచర న్యాయవాదులు అభినందించి సన్మానించారు.

కిట్ల పంపిణీ..



ఆత్మకూరు : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో గాంధ్ల శివ కుమార్ కుమార్తెసాన్విక జన్మదిన సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బందికి బ్లౌజులు, శానిటైజేషన్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,కౌన్సిలర్లు రామకృష్ణ, పోషన్న, అనిల్, దివాకర్ ,కూరగాయల రఘు, తోట రవి పాల్గొన్నారు.

చెత్త రహిత కొత్తకోటగా మారుద్దాం

- పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్



కొత్తకోట : తడి, పొడిచెత్తను.. మున్సిపాలిటీ అందించిన చెత్త బుట్టల ద్వారా.. ప్రతినిత్యం ప్రతి వార్డుకు వచ్చే మున్సిపల్ ఆటో సిబ్బందికి అందజేసి కొత్తకోటను స్వచ్ఛ కొత్తకోటగా మార్చడానికి పట్టణ ప్రజలు ముందుకు రావాలని మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయం నుంచి వివిధ వార్డుల ద్వారా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నూతన కమిషనర్ శ్రీనివాసులు సభాధ్యక్షత వహించారు. కొత్తకోట మున్సిపాలిటీ ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయస్థాయి మూడో ర్యాంకు సాధించి అవార్డు కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రోత్సాహంతో కొత్తకోట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపా లిటిగా మారుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి రమేష్ నాయక్, మున్సిపల్‌శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మున్సిపల్ ఆర్పీలు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయండి



వీపనగండ్ల : పూలేచ, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు శరత్ , మురళి కోరారు . శుక్రవారం మండలకేంద్రంలోని మహనీయుల విగ్రహాల ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లావ్యాప్తంగా 5వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించే పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల జీవితాల స్ఫూర్తిని దళిత, బడుగు, బలహీన వర్గాలకు వివరి ంచి చైతన్యం చేయడం కోసం సామాజిక చైతన్య సైకిల్ యాత్రలో ఆత్మగౌరవ సభలు పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రలు నీలి దండు కవాతులు నిర్వహిస్తున్నామని అన్నారు. దేశం, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నామని అన్నారు.మండలంలోని మేధావులు, అభ్యుదయవాదులు, సామాజిక సంఘాల నాయకులు, కేవీపీఎస్ కార్యకర్తలు పూలే,అంబేద్కర్ సందేశ్ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగులు వెంకటేష్ ,రఘు, నవీన్ , రాముడు, రాము , అంబేద్కర్ సంఘం నాయకులు సహదేవుడు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షునిగా గన్నోజు మోహనాచారి



వనపర్తి : స్వర్ణకార సంఘానికి నిర్వహించిన ఎలక్షన్లలో సమీప ప్రత్యర్థిపై విజయంసాధించి గన్నోజు మోహనచారి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారని ఎన్నికల కన్వీనర్ డీ.వేణు ఆచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా కటకంరమేష్ ఆచారి ఎన్నికయ్యాం ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు బ్రహ్మాచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షు లు పర మేశ్వర ఆచారి, స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్యాం సుందర్ ఆచారి, ఐక్య సంఘం వనపర్తి టౌన్ అధ్యక్షులు పీ. వెంకటాచారి, ఎన్. సత్యనారాయణ చారి, ఎన్ .మాధవాచారి, డీ .రాము ఆచారి, గన్నోజు రఘు చారి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగాన్ని రక్షించుకుందాం

- జిల్లా కోశాధికారి నందిమల్ల కిషోర్
- టెంపరరీ డ్రైవర్స్ ఆధ్వర్యంలో నిరసన



పెబ్బేరులో..



వనపర్తిలో..

నవ తెలంగాణ - వనపర్తి

రవాణా రంగాన్ని అందరం కలిసి రక్షించుకుందామని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి నందిమల్ల కిషోర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని టెంపరరీ డ్రైవర్స్ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నందిమల్ల కిషోర్ మాట్లాడుతూ ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు.. వనపర్తి పట్టణ కేంద్రంలో పది నిమిషాలు వాహనాలను నిలిపివేసి, టెంపరరీ డ్రైవర్స్ కార్యాలయం దగ్గర నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రవాణా రంగ కార్మికుల వ్యతిరేక విధానాల మీద, ప్రజా రవాణా వాహనాలకు డీజిల్ పై ఎక్సైజ్ సుంకము నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. టోల్ టాక్స్ పెంపు ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. పెట్రోల్ ధర పెంపుతో ప్రజలపై అదనపు భారం పడుతుందన్నారు. రవాణా నిత్యావసరాల వస్తువులపై ధరల ప్రభావం చూపుతుందని, మోటార్ వాహన చట్టం 2019 సవరించాలని డిమాండ్ చేశారు. 2023 ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిషన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజ లింగం,రాజు, నిరంజన్‌గౌడ్, అశోక్ బాలస్వామి, పాల్గొన్నారు.

పెబ్బేరు : రవాణా రంగాన్ని రక్షించుకుందామని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉశన్న అన్నారు. శుక్రవారం ఆటో ,తుఫాన్ అడ్డాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కేంద్రకమిటీ పిలుపు మేరకు.. పెబ్బేరు పట్టణంలో పది నిమిషాలు వాహనాలను నిలిపి కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న రవాణ రంగ కార్మికుల వ్యతిరేక విధానాలు, ప్రజా రావణ వాహనాలకు డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టోల్ టాక్స్ పెంపు ప్రతిపాదన విరమించుకోవాలని, రవాణా నిత్యవసర ధరలపై ప్రభావం చూపుతుందని, మోటార్ వాహన చట్టం 2019 సవరించాలని డిమాండ్ చేశారు. 2023 ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిషన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి గౌడ్, భీముడు, కాశన్న, ఎల్ల స్వామి, రామ కృష్ణ, రాములు, కర్ణాకర్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలని ధర్నా



ఆత్మకూరు : తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ, మహిళా బిల్లు, చట్టబద్ధత కల్పించాలని, పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనే డిమాండ్లతో శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ గత ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న హామీని నిలబెట్టుకుని శుద్ధితో అమలు చేయాలని అన్నారు. దీంతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ , మహిళా బిల్లు, పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు,ఉపాధ్యక్షులు పీ. జానయ్య, అశోక్, జం గయ్య, అమరచింత విజయ్ ,అంజమ్మ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం



కొత్తకోట : మండలంలోని పామాపురం గ్రామంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలో మత సామరస్యం వెల్లివిరిసింది. గ్రామంలోని భక్తాంజనేయ దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల తలంబ్రాల కార్యక్రమం ఇందుకు వేదికైంది. గ్రామానికి చెందిన మండల మైనారిటీ కో ఆప్షన్ సభ్యులు అల్లబాష నవమి వేడుకలో ఉత్సాహంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటి చెప్పారు. శ్రీరామ నవమి అయినా అటు వినాయక చవితి అయినా ఇలా ఏ పండుగ వచ్చినా అల్లబాష భక్తితో పాల్గొంటూ తనవంతుగా సేవలు అందిస్తున్నారు. శ్రీరామ నవమి రోజున అల్లబాష భక్తుల నుంచి చదివింపులను రాబట్టడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించడం ప్రత్యేకత. గామ యువకుడు వారణాసి సుధాకర్ చారితో పాటు కొందరు గ్రామస్తులు అల్లబాష సేవలను గుర్తు చేస్తూ ఆయనకు శాలువా, ప్రత్యేక బహుమతి అందజేసి అభినందనలు తెలియజేశారు.అల్లబాష స్పందిస్తూ, ఒకరి మతాన్ని మరొకరు పరస్పరం గౌరవించుకోవాలని సూచించారు.కుల, మత వైషమ్యాలు లేకుండా పండుగలను నిర్వహించు కోవడంలో కలిగే సంతోషం మరొకటి ఉండదన్నారు. సత్కార కార్యక్రమంలో కృపాకర్, రాంరెడ్డి, వాకిటి జనార్ధన్, చాకలి మన్నెం, పూజారి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

వీపనగండ్ల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిరుధాన్యాలపైఅవగాహన సదస్సు నిర్వహించారు . గ్రామంలోని ఐదు సెంటర్ల కలిపిమహిళలు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు చిరుధాన్యాలపై ఎంపీడీవో కథలప్ప, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుగుణభాయ్ , కమల, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



అంధత్వ నివారణకు కృషి : జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్



కొత్తకోట : అంధత్వ రహిత సమాజమే సీఎం కేసీఆర్ లక్ష్యమని.. కంటివెలుగును 18ఏళ్ల పైబడిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోనీ ఎంబీ చర్చి వద్ద కంటి వెలుగు కార్యక్రమాన్ని..13,14, 15వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా...కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పద్మ అయ్యన్న సభా అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమం విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్‌ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జయంతి, ఉమ్మడి జిల్లాల టీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనుజీ, మున్సిపల్ కౌన్సిలర్లు చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జే ఎం మిషేక్,తాహెసీన్ వహీద్ అలీ, మాజీ వార్డు సభ్యులు సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్, బీఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్, చింటూ, మహేష్, జేమ్స్, అనిల్, రషీద్, మున్సిపల్ హరితహారం ఉద్యోగి కృపయ్య, మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ వెంకటయ్యతో పాటు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలంలోని సంపత్రాపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రామేశ్వరరావు ప్రారంభించారు.కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత , డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన గదిని తెరిస్తే కఠిన చర్యలు

కొత్తకోట : గతంలో కొత్తకోటలో కొనసాగుతున్న జీటీ నారాయణ స్కూల్, కోచింగ్ సెంటర్ పేరుతో బోగస్ సర్టిఫికేట్ లు ఇస్తున్న కారణంగా జిల్లా విద్యాధికారి సమక్షంలో సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన గదులను యధావిధిగా వాడుకుంటున్నాడని భరత్ అనే వ్యక్తి ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. జిల్లా విద్యాధికారి రవీందర్, తహసీల్దార్ బాల్‌రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్సై నాగశేఖర్ రెడ్డి సమక్షంలో జిటి నారాయణ కాన్సెప్ట్ స్కూల్ ను పరిశీలించారు. సీజ్ చేసిన గదితో పాటు మరొక గదిని కూడా సీజ్ చేసినట్లు డీఈఓ తెలిపారు. హాస్టల్ కు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని నిబంధనలకు విరుద్ధంగా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేపు ఎమ్మెల్యే సీతక్క రాక

ఆత్మకూర్ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివా సులు అధ్యక్షతన శుక్రవారం కాంగ్రెస్ ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలోని రేచింతల గ్రామానికి ఇందిరా గాంధీ విగ్రహం ఆవి ష్కరణ నిమిత్తం ఆదివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొ న్నారు. రేచింతలలో ఆదివారం సీతమ్మకు ఘన స్వాగతం పలుకేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఆమెతో పాటు చిన్నారెడ్డి , సంపత్ కు మార్, మల్లు రవి, రాష్ట్ర ప్రధాన నాయకులు వస్తున్నారని తెలిపారు. ఎన్ఎస్ యూఐ, యువజన సం ఘం, మహిళా సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్ మైనార్టీ సెల్ నాయకులు బాధ్యత తీసు కొని కార్యకర్తలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్ ,నియోజకవర్గ నాయకులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి, పోలీస్‌చంద్రశేఖర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి ,మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మొగిలిగంగా ధర్ గౌడ్, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, మహిళ నాయకులు విజయలక్ష్మి ,మాజీ జెడ్పీటీసీ బాలకిష్టన్న, ఎస్సీ, బీసీ మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపడం దుర్మార్గం: సీపీఐ



వనపర్తి : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు, ధరల పెంపుతో ప్రజలపై మోయ లేని భారం మోపడం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. కళావతమ్మ రమేష్ విమ ర్శించారు. శుక్రవారం వన పర్తి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యుత్ యూనిట్ పై సర్దుబా టు చార్జీలు 30 పైసలు ఏప్రిల్ నుంచి అదనంగా వసూలుకు విద్యుత్తు సంస్థలకు ఈఆర్సి అనుమతి ఇచ్చిందని విమర్శించారు. ఇప్పటికే కరెంటు చార్జీలు మోయ లేనంతగా పెరిగాయన్నారు. సర్దుబాటు చార్జీని తక్షణం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేదా ప్రభుత్వమే సర్దుబాటు చార్జీ భరించాలన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు పెంచి సామాన్యులను దోచి ధనవంతులకు పెడుతున్నా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాల న్నారు. ఈ సమావేశంలో లావణ్య, జ్యోతి, వంశీ పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల పరిశీలన

వీపనగండ్ల : మండలకేంద్రంలోని 3నుంచి ప్రారంభం కానున్న తరుణంలో పది పరీక్ష కేంద్రాలను మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలకు 170 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి, విద్యుత్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంబడి ఎంపీడీవో కథలప్ప, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి , సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఎన్నిక

ఆత్మకూరు : పట్టణంలో నూతన బార్ అసోసియేషన్‌ను శుక్రవారం ఎన్నుకున్నట్లు ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఏ .నారాయణ గౌడ్ ఉపాధ్యక్షులుగా జీ.కే రాములు ,ప్రధాన కార్యదర్శిగా డీ.అశోక్ కుమార్, జాయింట్ కార్యదర్శిగా బీవీ రత్నం, ట్రెజరర్ గా కే.ముక్తేశ్వర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ,ఎల్ శ్రీనివాసరెడ్డి, ఏపీ రాజేందర్, ఏ సుదర్శన్ గౌడ్ , కే కిషోర్, అబ్రహం., సలహా సంఘం సభ్యులుగా వై.తిప్పారెడ్డి, సీ.రామేశ్వర్ రెడ్డి, మొగిలి గంగాధర్‌గౌడ్, వై విజయ భాస్కర్ రెడ్డి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

అనుగొండకు మొదటి బహుమతి



ఆత్మకూరు : శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని మూలమల్ల గ్రామంలో ఉమ్మడి జిల్లా సంబంధించి రెండు ఎద్దుల గిరిక పోటీలలో మొదటి బహుమతిగా అనుగొండ రూ.16000/, రెండో బహుమతిగా వడ్డే వాటా రూ. 12000/, మూడో బహుమతిగా కూచునే ర్ల రూ.8000/, నాలుగో బహుమతిగా కర్నే (మక్తల్) రూ.6000/, పొందినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి వరకు కొనసాగాయి . బహుమతి పొందిన వాటికి మొదటి బహుమతిని వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంత్ రాజు, ఆనంద్ గౌడ్ తదితరులు అందజేశారు.

ఎల్లయ్య సేవలు మరువలేనివి



పెబ్బేరు: ఎల్లయ్య సేవలు మరువలేనివి అని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాచ్‌మెన్, స్వీపర్ గా పని చేసిన గోనెల ఎల్లయ్యకు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీపర్‌గా ఎల్లయ్య రూ.75 లవేతనంతో జీవితాన్ని ప్రారంభించి విద్యార్థులు, ఉపాధ్యాయుతో మన్ననలు పొంది ఎంపీడీఓ కార్యాలయంలో కష్టసుఖాలను అనువవించి ప్రజా ప్రతినిధులు, అధికారులు నుంచి ప్రసంసలు పొంది సేవలందించిన ఎల్లయ్యను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజ కురుమూర్తి, జెడ్పీటీసీ పద్మ వెంకటేష్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

వీపనగండ్ల : మండలంలోని కల్వరాల,గోవర్ధనగిరి,వీపనగండ్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సమా వేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరాలలో సర్పంచ్ రఘు నాథ్‌రెడ్డి10 జీపీఏలో సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలు ఇవ్వడం జరుగు తుందని ప్రక టించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీని వాసులు మాట్లాడుతూ పరీక్షలు రాయడంలో విద్యార్థులకు మెలకువలను సూచించారు. కార్యక్ర మంలో కార్యదర్శి కురు మయ్య ,పాఠశాల ఉపాధ్యా యులు భాస్కర్, రాజు , కృష్ణవేణి , శేఖర్ , శివుడు, డాక్టర్ వీ. భానుచందర్ , అంజియా, పులిందర్, షబ్బీర్,అహ్మద్ ,అలి వేలు, శేఖర్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ,ఉపాధ్యాయులు వెంకటయ్య ,రాములు, బీచ్‌పల్లి , కొండలయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి: కేవీపీఎస్

తాడూర్ : అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.అనంతరం తహసీల్దార్ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం వింజమూరు గ్రామంలో ఈ నెల 28న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిందన్నారు. అదే గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ బిజెపి కార్యకర్తలేనని తక్షణమే ఆ దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు ముసుగు ధరించి ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి గ్రామ ప్రశాంత వాతావరణాన్నిదెబ్బతీశారని ఆ దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు సత్యనారాయణ బీఎస్పీ మండల ఇంచార్జి కోట్ర బాలు, యాదయ్య, రాములు, చెనయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి భవనానికి ప్రాపర్టీ ట్యాక్స్ లెక్కించి వసూలు చేయాలి

• జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

మున్సిపాలిటీలోని ప్రతి భవనానికి ప్రాపర్టీ ట్యాక్స్ లెక్కించి వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. శుక్రవారం ఉదయం నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నాగర్ కర్నూల్ మున్సిపాలిటి వార్షిక బడ్జెట్ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కి ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని, ఆదాయం ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఇంచార్జి యాదయ్య మున్సిపాలిటికి సంబంధించిన 2022-23 సవరణ బడ్జెట్ తో పాటు 2023-24 సంవత్సరానికి బడ్జెట్ అంచనా ఆదాయం, వ్యయం పై రూపొందించిన నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 22 కోట్ల 66 లక్షల 22 వేల తో బడ్జెట్ ఆమోదం చేసుకున్నారు. ఇందులో ఏప్రిల్ ఒకటి 2023 నాటికి ప్రారంభ నిల్వ 18.01 లక్షలు చూపించారు. 2023-24 లో సాధారణ ఆదాయం 794.50 లక్షలు ఉంటాయన్నారు. అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యయములు, డిపాజిట్లు, గ్రాంట్లు 1468.52 లక్షలు ఉండబోతుంది. 2023-24 సంవత్సరానికి అంచనా వ్యయం 2157.64 లక్షలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటికి ఆదాయ వనరులు పెంచుకోడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఉన్న మొత్తం ఇళ్లకు ట్యాక్స్ పరిధిలోకి తీసుకురావాలని ఇళ్లతో పాటు వ్యాపార సంస్థల నుండి రావలసిన ట్యాక్స్ ను వందశాతం వాసులు చేయాలన్నారు. దీనికి తోడు ఫంక్షన్ హాల్ వంటివి నిర్మించి వాటి నుండి ఆదాయం పొందాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని ప్రజా మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకువచ్చి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీలో కొత్తగా కలిసిన గ్రామ పంచాయతీలు, కొత్తగా ఏర్పడిన కాలనీల పై ఎక్కువ శ్రద్ధ పెట్టి మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీలో జంతు నియంత్రణ (ఏ.బి.సి) కేంద్రం నెలకొల్పడం పట్ల అభినందనలు తెలిపారు. రోడ్లు, డ్రైన్ లు, తాగు నీటి వసతి కల్పన వంటి మౌళిక వసతులు ప్రధాన ఎజెండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ , వైస్ చైర్మన్ బాబు రావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అల్లపూర్ గ్రామపంచాయతి ఉత్తమ చైల్డ్ ఫ్రెండ్లీ అవార్డు

నవతెలంగాణ- కందనూలు



జాతీయ గ్రామపంచాయతీ అవార్డుల్లో నాగర్ కర్నూల్ జిల్లాలోని అల్లపూర్ గ్రామ పంచాయతి ఉత్తమ చైల్డ్ ఫ్రెండ్లీ అవార్డును రాష్ట్ర స్థాయిలో గెలుపొం దిదని అదనపు కలెక్టర్ మను చౌదరి తెలిపారు.శుక్రవారం హైద్రాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ ఆడిటోరి యంలో జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. అల్లాపూర్ గ్రామ పంచాయతీ చైల్డ్ ఫ్రెండ్లీ అవార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు.

తాడూర్ : ఉత్తమ అవార్డుల పంపిణీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది అంశాలలో అవార్డులు ప్రకటించిన అందులో భాగంగా తాడూరు మండల అల్లాపూర్ ఇంద్రకల్ గ్రామపంచాయతీలు అవార్డులకు ఎంపికచేశారు.శుక్రవారం రాజేంద్రనగర్ లో వ్యవసాయ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదగా అల్లాపూర్ ఇంద్రకళ గ్రామ సర్పంచులు అవార్డులను అందుకున్నట్లు ఇంద్రకళ గ్రామ సర్పంచ్ బొడ్డు రమణ ఒక ప్రకటనలో తెలిపారు

డప్పు స్వామికి సన్మానం

నవతెలంగాణ- కోడేరు

నాగులపల్లి గ్రామ సర్పంచ్ వీరపాగ వెంకటస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ డప్పు స్వామిని సన్మానించారు. ఈనెల 25 న తమిళనాడులోని హెూసూరు పట్టణంలో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు చే డాక్టరేట్ అవార్డు అందుకున్న డప్పు స్వామిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి డీలర్ కేశపాగ శ్రీహరి, వాల్మీకి జిల్లా నాయకులు సైదులు, ఎస్ఎంసి చైర్మన్ సిరిగిరి కృష్ణ, వాల్మీకి మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల చంద్రయ్య, శేఖర్, వీరపాగ భాస్కర్, వీరపాగ వెంకట్ రాములు పాల్గొన్నారు

ఏప్రిల్ 2న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

నవ తెలంగాణ- కందనూలు

వచ్చేనెల 15 మరియు 16వ తారీఖులల్లో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోయే తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ కప్ అండర్-20 జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై లిజిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు కల్వకుర్తి పట్టణ సమీపానగల సిబిఎం కళాశాల మైదానంలో వచ్చే నెల ఏప్రిల్ 2న (ఆదివారం) ఉదయం 9గంటలకు నిర్వహిస్తామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై జిల్లాకేంద్రం లోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏప్రిల్ నెల 28 నుంచి 30 తారీఖు వరకు జరగబోయే 21వ జాతీయ ఫెడరేషన్ కప్ అండర్-20 జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కోసం తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ కప్ అండర్ -20 జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు హన్మకొండలో వచ్చే నెల 15,16 తేదీలలో జరగనున్నాయి,ఈ నేపథ్యంలో ఏప్రిల్ 2న కల్వకుర్తి సమీపానగల సిబిఎం కళాశాల మైదానంలో జరిగే జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు.

పదవి విరమణ ఉద్యోగికి ఘన సన్మానం..

వెల్దండ : వెల్దండ సింగిల్ విండో కార్యాల యంలో సిబ్బంది పనిచేసి శుక్రవారం పదవి విరమణ పొందిన కళమ్మ కు సొసైటి చైర్మన్ , సిబ్బంది అధ్వర్యంలో పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనగా సన్మాంచారు. ఉద్యోగు లందరికీ పదవి విరమణ తప్పదని , ఉద్యోగంలో ఉన్నన్ని రోజులు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేయాలని చైర్మన్ భాస్కర్ రావు సూచించారు. పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ఉద్యోగ జీవితం ప్రభావితం చేసేవిధంగా వృత్తి చేయాలని చైర్మన్ పేర్కొన్నారు.పదవి విరమణ కలమ్మ ను వెల్దండ జర్నలిస్ట్ సంఘం అధ్వర్యం లో శాలువ కప్పి ఘంనగా సత్కరించారు. అనంతరం పదవి విరమణ పొందిన కళ్ళమ్మ కు రిటైర్మెంట్ బెనిఫిట్ క్రింద సొసైటి చైర్మన్ చేతుల మీదుగా రూ. 1 లక్ష చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి , సాదిక్ , డైరెక్టర్ లు నాగులు నాయక్ , వెంకటయ్య గౌడ్ , శేఖర్ ,రాఘవేంద్ర రెడ్డి, రాజేందర్ రెడ్డి, జంగయ్య యాదవ్ , జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ , రాజయ్య, కర్ణకార్ గౌడ్ , పురుషోత్తం రెడ్డి , శ్రీను ,రవీందర్ యాదవ్ ,శ్రీనివాసులు ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ



తాడూర్ : అంతారం గ్రామమునకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వేముల సుఖజీవన్ రావు వారి పెద్ద కుమారుడు వేముల సాయి సచిన్ జన్మదినం సందర్భముగా, వారి అత్తమ్మ కీ.శే . చిత్తలూరి కమలాదేవి జ్ఞాపకార్థంగా జన్మనిచ్చిన వారి స్వంత గ్రామమైన అంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో గల మొత్తం 131 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేషగిరి మాట్లాడుతూ సొంత గ్రామం పై మమకారంతో గ్రామంలోని పేద విద్యార్థులకు సేవ చేయాలనే ఆలోచన రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. పాఠశాలలోని పేద విద్యార్థులకు అవసరమైన వాటిని ఇంత పెద్ద మొత్తంలో అందించి తన దాతృత్వాన్ని చాటుకున్న సుఖ జీవన్ రావు కుటుంబానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో సుఖ జీవన్ రావు జానకి ప్రసన్న గ్రామ సర్పంచ్ జయమ్మ, చిన్న రాములు, పంచాయతీ సెక్రెటరీ ఉమాదేవి, విద్యా కమిటీ చైర్మన్ కృష్ణయ్య , గ్రామ పెద్దలు వేముల మధుసూదన్ రావు, చిన్న రాములు ,ఉపాధ్యాయులు శ్రీ రాఘవేందర్, చెన్నయ్య , సమీనా బేగం పాల్గొన్నారు

విద్యార్థులు ఉపాధ్యాయులైనా వేళా..



పెంట్లవెల్లి : మండల పరిధిలోని కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా భానుప్రియ, డీఓగా భరత్ కుమార్ గౌడ్, ఎంఈఓగా ప్రశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ యశ్వంత్ కుమార్, విధులు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్, ఉపాధ్యాయులు యాదగిరి, శివకుమార్ ,వరలక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి : చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదవాలని సూచించారు 2022సంవత్సరం పాలీసెట్ లో తెలంగాణ రాష్ట్రంలో 10వ ర్యాంకు సాధించిన సౌమిత్ విద్యార్థికి 1 లక్ష116 రూపాయల నగదు, పదవ తరగతిలో పది పాయింట్లు సాధించిన శ్రీలేఖ అనే విద్యార్థికి5116 రూపాయల నగదు బహుమతులను పాఠశాల డైరెక్టర్ బాలమణి బచ్చన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్మల లక్ష్మారెడ్డి తోపాటు, సాయిబాబు కరస్పాండెంట్ సురేందర్ రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వర న్యాయం జరిగేలా చూడాలి : కలెక్టర్



నవ తెలంగాణ -కందనూలు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్/విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ ల పై జరిగిన అఘాయిత్యాలు, దౌర్జన్యాల పై పకడ్బందీగా కేసులు నమోదు చేయడమే కాకుండా బాధితులకు నష్టపరిహారం విషయంలో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అధికారులు, పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో 2016 నుండి డిసెంబర్ 2022 నాటికి నమోదు అయిన కేసుల్లో మొదటి స్టేజిలో 328 కేసులకు గాను 313 కేసులకు రూ. 1.87 కోట్ల రూపాయలు మొదటి స్టేజి లో పరిహారంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో రెండు కేసులు తిరస్కరించబడగ 13 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. రెండవ స్టేజి లో ఉన్న 242 కేసుల్లో 226 కేసులకు రూ. 2.09 కోట్లు పరిహారంగా బాధిత కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 14 కేసులు పెండింగ్ లో ఉండగా రెండు కేసులు తిరస్కరణకు గురి అయినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి నెలా సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా నిర్వహించి, ఆర్డీఓ ద్వారా రిపోర్టు పంపాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కోళ్ల శివ , జిల్లా ఎస్పీ కె. మనోహర్, ఎస్సి సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాంలాల్, ఆర్డీఓ లు, డిఎస్పీ లు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

కుట్రలతోనే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు :నాగం జనార్దన్ రెడ్డి



కందనూలు : ప్రధాని నరేంద్ర మోడీకి ఆదాని అంబానీలకు ఉన్న సంబంధాలపై పార్లమెంటులో నిలదీయడం వల్లే రాహుల్ గాంధీ పై అనార్హత వేటు వేసే విధంగా నరేంద్ర మోడీ కుట్రలు చేశారని రెండు సంవత్సరాలు శిక్షపడేలా న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకువచ్చారని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన రాజకీయ ఎన్నికల బహిరంగ సభలో లలిత్ మోడీ నీరజ్ మోడీ లక్షల కోట్లు ప్రజాధనం దోచుకొని వెళ్లిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆదాని అంబానీలపై ఉన్న శ్రద్ధ సామాన్య ప్రజలపై లేదని నిలదీయడం వల్లే పరువు నష్టం కేసు వేయడం జరిగిందని ఆరోపించారు. కేసు నమోదు చేసిన ఎమ్మెల్యే కూడా కోర్టులో స్టేట్ తీసుకొని రావడం జరిగిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగడం లేదని ప్రశ్నించే గొంతులపై వేధిం పులకు దిగడం దారుణమన్నారు. ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ఎలాంటి అసభ్యకర పదజాలాన్ని వాడలేదని రాజకీయ ఎన్నికల సభలో ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని అప్పగిస్తున్నారని ప్రశ్నించడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో చరిత్రహీనుడుగా మిగలడం ఖాయమని రాహుల్ గాంధీ నివాస గృహాన్ని కూడా ఖాళీ చేయమని ఆదేశించడం దుర్మార్గమన్నారు. ప్రతిపక్షాలు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని దేశంలో లక్షల కోట్ల కుంభకోణాలు జరిగిన ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మెడికల్ కళాశాలను ప్రచార అస్త్రంగా వాడు కుంటున్నారని ఆరోపించారు. మార్కండేయ ప్రాజెక్టు పనులను ప్రారంభించక పోతే రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు బాలా గౌడ్ ,నారాయణ గౌడ్, పాండు శ్రీను పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో జీవన ప్రమాణ స్థాయి మెరుగు

నవతెలంగాణ- తెలకపల్లి

చిరుధాన్యాలతో చిన్నారులకు పోషక విలువలతో పాటు సంపూర్ణ ఆరోగ్యం జీవనం స్థాయి మెరుగవుతుందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు డి చంద్రకళ అన్నారు. శుక్రవారం పోషణ పక్షం లో భాగంగా సిద్దార్థ హై స్కూల్ లో చిరుధాన్యాల ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు కిశోర బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని దీనిని నివారించడానికి చిరుధాన్యాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్ అంగన్వాడి టీచర్లు అక్తర్ ఇందిరా, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ గౌడ్, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నిర్లక్షానికి ఎంఎస్ఎఫ్ నిరసన

నవతెలంగాణ - కందనూలు

మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్షానికి నిరసనగా మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ని ముట్టడించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, గుట విజయ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కరిగాళ్ల దశరతం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశిం, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బుక్కపురం మహేష్ జై భారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి పంబల్ల రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు నాగన్న, రామకృష్ణ, ఉదయ్ ,రాం ప్రసాద్, పవన్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలి

నవతెలంగాణ - వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వంగూరు మండలంలోని జాజాల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు ప్రతి జీవికి చాలా అవసరము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్టెమ్మ ఎంపీటీసీ వెంకటమ్మ లక్ష్మయ్య చిన్నయ్య శంకరయ్య రాజు జానీ పాషా సూపర్వైజర్ ప్రమోద్ కుమార్ పంచాయతి కార్యదర్శి భీమయ్యగౌడ్ అసిస్టెంట్ నాగార్జున, డిఈఓ రూపేష్ ,ఏఎన్ఎంలు జ్యోతి, లక్ష్మి దేవి, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు రామ, కిష్టమ్మ, నిర్మల, వనజా, యాదమ్మ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెడుతాం

నవతెలంగాణ -బిజినేపల్లి

అధికార మదంతో అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీకి చెందిన గల్లీ లీడర్ నుండి రాష్ట్ర స్థాయి లీడర్ వరకు ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టే వరకు ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి నెడనూరి దిలీపాచారి అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం బూత్ స్వశక్తీకరణ్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూషయ్య, జిల్లా నాయకులు నారాయ ణాచారి, అతి నారపు తిరుపతయ్య, మట్ట వెంకట్రాములు గౌడ్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, దోమ తిరుపతి రెడ్డి, రమేష్ గౌడ్, భూపతి సాగర్, లక్ష్మీనారాయణ, కపిలవాయి శేఖర్, కదిరె రాము తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ 3 నుంచి సలేశ్వరం జాతర

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ దట్టమైన అటవీ లోయ ప్రాంతంలో సలేశ్వరం జాతరను ఘనంగా నిర్వహించనున్నట్టు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సలేశ్వరం జాతర ఉత్సవాలను ఏప్రిల్ 3 నుండి 11 వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉత్సవాలను ప్రారంభించడానికి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, నాగర్ కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్, డీఎఫ్ఓ రోహిత్ గోపిడిలు రానున్నారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు తాగునీటి వసతులను, ఉత్సవాలు జరిగే రోజులలో నిత్యాన్న దానాలను ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 85 మంది విద్యార్థులకు క్లాస్మేట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశామని ప్రధాన కార్యదర్శి పెద్ది మురళి తెలిపారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సుమారు 500 మందికి పైగా వ్రాత పరీక్షకు గాను ప్యాడ్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు , క్లాస్మెట్ క్లబ్ కోశాధికారి ఓరుగంటి సాయి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు పోనుగోటి రవీందర్ రావు సమకూర్చిన ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి, కొట్ర గ్రామ సేవా సమితి సభ్యులు వెంకటయ్య, నాగరాజు గౌడ్, బూత్కూరి మల్లేష్, కడారి రవీందర్, అర్జున్, బాల్ చంద్రయ్య, కడారి జంగయ్య, సహదేవ్, ఉప్పునమోని మల్లేష్, శ్రీనివాసులు ఉపాధ్యాయులు విజయకుమార్, తావూరియా, బాలాజీ, రామారావు, కిరణ్ ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవ తెలంగాణ- కందనూలు

జిల్లాలో 67 హై స్కూల్ లలో సైబర్ అంబాసిడర్ ప్రోగ్రాములు నిర్వహించారు. ప్రతి స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు ఇద్దరు టీచర్లకు సైబర్ నేరాలపై ఆన్‌లైన్ క్లాసులు ఇవ్వడం జరిగిందని జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ జరుగుతున్న మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ విద్య సంస్థలలో ఈవ్ టీజింగ్ పై రక్షణ కొరకు షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని ఎలాంటి వేధింపులకు గురి అవుతున్న బాలికలైన మహిళలైన షీ టీమ్స్ ను వినియోగించుకునేలా మహిళలు బాలికలు నిర్భయంగా ముందుకు రావాలని వేధింపుల నుండి బయటపడాలని ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అమ్మాయిలు స్కూల్లో సేఫ్ గా ఉన్నప్పటికీ ఎక్కడైనా మగవారి ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా100 నంబర్ కి ఫిర్యాదు చేయాలన్నారు.

'ఆమని రాగాలు' పుస్తకావిష్కరణ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రముఖ కవయిత్రి, విశ్రాంత ఉపాధ్యాయురాలు అయిన అనిత సామాజిక అంశాలపై రాసిన "ఆమని రాగాలు" కవితల పుస్తకం శ్రీ ఆంజనేయ, అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. ప్రముఖ కవి , గాయకులు చిత్రకారులు అయిన మండికారి బాలాజీ పుస్తక సమీక్షను నిర్వహించగా కవయిత్రి అనిత మొదటి పుస్తకాన్ని ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అందించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవని సతీష్ మాదిగ , రిటైర్డ్ హెడ్ మాస్టర్ వీ.హెచ్.పి జిల్లా అధ్యక్షుడు మిరియాల సుధాకరయ్య , ఆరెస్సెస్ జిల్లా సంఘ చాలక్ కర్రెమ్ నారాయణ, సామాజిక సమరసత రాష్ట్ర నాయకులు వీరబొమ్ము దామోదర్ శెట్టి , వి.హెచ్.పి. అధ్యక్షుడు , ప్రముఖ కవి వెంకటేశ్వర శర్మ , బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ , టిఆర్ఎఎస్ అచ్చంపేట మండల అధ్యక్షులు పుల్జాల రమేష్, అంజని సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతా బాయి , శకుంతల , కృష్ణవేణి, మంగమ్మ , గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ వంశీకృష్ణ : బీఆర్ఎస్ దళిత, గిరిజన నాయకులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



ప్రజా సమస్యలపై ఏనాడు పోరాటం చేయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ నేడు ఎమ్మెల్యే గువ్వల బాలరాజును తిట్టడమే పనిగా పెట్టుకున్న నిన్ను ప్రజలు 5వ సారి కూడా ఓడించడానికి సిద్ధంగా వున్నారని బీఆర్ఎస్ నాయకులు శంకర్ మాదిగ, బొమ్మనపల్లి సర్పంచ్ బోడ్యా నాయక్, బీఆర్ఎస్ అచ్చంపేట డివిజన్ యువజన అధ్యక్షులు కొర్ర వంశీనాయక్‌లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను ఉద్దేశించి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ దళిత సామాజిక వర్గ ప్రతినిధిని అని చెప్పుకుంటూ అణగారిన, అన్ని వర్గాల ప్రతినిధి, నాయకుడ్కైన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజుపై మతి భ్రమించి నిరాధారమైన ఆరోపణలు చేయడమే కాకుండా తన స్థాయిని దిగజార్చుకొని బూతు మాటలతో మాట్లాడుతూ దాడులకు ఉసిగొలుపుతూ సానుభూతి పొందాలని చూస్తున్నాదన్నారు. దళిత, గిరిజన ప్రాంతమైన ఈ నియోజకవర్గాన్ని జిల్లాలోనే సస్యశ్యామలంగా మార్చిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభివృద్ధి నీ కంటికి కనిపించడం లేదంటూ కంటి వెలుగులో పరీక్షించుకోవాలని కొర్ర వంశీ నాయక్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణనుద్దేశించి అన్నారు. క్రమశిక్షణ కలిగిన, పోరాటాల ద్వారా ప్రజల నుండి పుట్టిన మా నాయకుడు నేర్పిన సంస్కారంతో మేము మీలా రెచ్చగొట్టే మాటలు మాట్లాడలేమని మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణను ఉద్దేశించి అన్నారు. నీచ రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. ఇకనైన చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ దళిత, గిరిజన నాయకులు, కార్యకర్తలు అజయ్, విజయ్, రాజు, రాఘవేందర్, రాము, బుద్ధుమఋల శంకర్, పర్వతాలు, విష్ణు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ మరచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు : డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ



బల్మూరు: ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజలపై భారాలు మోపుతున్నాయని డిసిసి అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో హత్‌సేహత్‌జోడో అభియాన్ టగడప గడపకు కాంగ్రెస్ యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనీ గ్రామంలోని వివిధ వార్డులలో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని వారికీ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో బల్మూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్‌రెడ్డి, కొండనాగుల గ్రామ అధ్యక్షుడు బుచ్చయ్య, గుయ్యం వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతిరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య,గణపతి రెడ్డి,విష్ణు, తవిటి అశోక్,యాదగిరి, మైసన్న, శంకర్, మహమూద్నా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, కోరే శీను, రమేష్, చెన్నకేశవ,పి మహేష్, మొగులాల్, బాలేశ్వర, శేఖర్, కొండల్,నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కోరిన ప్రతి రైతుకు రుణాలు అందిస్తాం : జూపల్లి భాస్కరరావు

వెల్దండ : ఋణం కావాలని కోరిన ప్రతి రైతుకు నిబధనల ప్రకారం రుణాలు అందిస్తామని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. వెల్దండ సొసైటి ద్వార ఇప్పటివరకు రైతులకు రూ. 32 కోట్ల రుణాలు అందజేసి జిల్లాలో నే అగ్రగామిగా నిలిచమన్నారు. రెండు కోట్ల 70 లక్షల దీర్ఘకాలిక రుణాలు, 9 కోట్ల స్వల్పకాలిక రుణాల అందజేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రైతులకు సూచించారు. పిఎసిఎస్ ద్వారా రుణాలు తీసుకున్న 64 మంది రైతులు సకాలంలో చెల్లించకపోవడంతో వీరందరూ డిఫాల్ట్ కింద నమోదు అయ్యారని వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రైతులు రుణాలు చెల్లించవచ్చని చైర్మన్ తెలిపారు. జూన్ 31 వరకు రుణాలు రికవరీ చేసి సహకార సంఘాన్ని ప్రగతి బాటలో నడిపిస్తామని చైర్మన్ పేర్కొన్నారు. జీవో నెంబర్ 44 తో టి ఎస్ ఎస్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరికీ బదిలీల ప్రక్రియ జూలై నెలలో ప్రారంభం కానుందని చైర్మన తెలిపారు. ఈ సమావేశంలో సింగిల్ డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్ ముదిరాజ్, నాగులు నాయక్, రాజేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి , పిఎసిఎస్ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది వెంకట్ రెడ్డి, సాదిక్, తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE MACT-CUM-XXVII ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
M.V.O.P No. 479 of 2016

Between:
Mr.K. Satyanarayana .....Petitioner
AND
Mr. G Mohan Reddy and others ....Respondents

1) Mr.Ganta Mohan Reddy, S/o G.Ram Reddy, Age Major, Occ: Owner of Bus bearing No.AP 09TA 4592, H No.1-33, Ranga Rao Thota, Badepally, Jadcherla, Mahabubnagar dist ....Respondent No.1
2) Mr. MA. Nayum, S/o MA. Shukur, Age: 50 years, Occ: Owner of Bus bearing No. AP 09TA 4592, H.No.1-33, Ranga Rao Thota, Badepally, Jadcherla, Mahabubnagar Dist ....Respondent No.3

Whereas the above named Petitioners filed compensation petition against you and National.Insurance Company Ltd for a sum of Rs 3,00,000/- for the accident caused by your vehicle Bus bearing No AP 09TA 4592 on 16-08-2016 at Eegalapenta PS limits. The above case is posted to 28-04-2023. You are hereby summon to appear either in person or through pleader with you defence if any at 10.30 AM on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined expate.

(By Order of the Hon'ble court)
C.Venu Gopal Reddy
Advocate
Off: 2-4-120/18, Swaroop Naga
Uppal, Hyderabad.
Ph: 9440431541

నూతన ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



ఊట్కూర్ : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా శుక్రవారం తపస్ అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ తెలంగాణ శాసన మండలిలో ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్సీకి వినిపించినట్లు వారు తెలిపారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 శనివారం 1 ఏప్రిల్ 2023

మైనార్టీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు వాయిదా

ఊట్కూర్ : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు మధ్యలోనే అధికారులు వాయిదా వేసిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూల కోసం అధికారులు ఏర్పాటు చేశారు. వీటిని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల మైనార్టీ కార్పొరేషన్ కింద వందలాది మంది దరఖాస్తుదారులు కార్యాలయానికి సకాలంలో చేరుకున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా కొద్దిసేపు దరఖాస్తు దారుల నుంచి ఫారమ్స్ తీసుకోవడంలో గందరగోళంగా మారడంతో మధ్యలోనే ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో చుట్టూపక్కల గ్రామాల నుంచి ఇంటర్వ్యూ నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు కార్యాలయం ఎదుట రెండు గంటల పాటు వేచి చూశారు. మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారేమో అని కార్యాలయం ఎదుట ఆశతో వందలాదిమంది నిలబడ్డారు. ఒక్కరోజు పని మొత్తం పోయింది మరోపక్క ఇంటర్వ్యూలు జరగకపోవడంతో దరఖాస్తుదారులు బాధగా తమ తమ గ్రామాలకు వెనుదిరిగారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో కాళప్ప విలేకరులకు తెలిపారు. మళ్లీ ఇంటర్వ్యూలు త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలో 7 యూనిట్‌లకు గాను ఆన్లైన్లో 414 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.

ఈవీఎం గోదాం కలెక్టర్ తనిఖీ



ధరూర్ : ఈవీఎం గోదాంను కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తనిఖీ చేశారు. కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఉన్న ఈ.వీ.ఎం. గోదాంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు..ప్రతి మూడు నెలలకు ఒక ఒకసారి నిర్వహించే గోదాం తనిఖీలో భాగంగా తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను పోల్టికల్ పార్టీ వారితో కలిసి రెవెన్యూ సిబ్బందితో తాళం తీయించి పరిశీలించారు.భద్రతలో ఏమాత్రం అశ్రద్ధ తగదని, సిబ్బంది నింతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రతి మూడు నెలల ఒక్కసారి ఈవీఎం గోదాములను పరిశీలిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ వెంకటేష్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆర్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ మహబూబ్ , వై ఎస్ ఆర్ టీపీ అతి కూల్ రహమాన్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో కలెక్టర్, మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని కర్నూల్ రోడ్డు అక్షయ ఫంక్షన్ హాల్లో జరిగిన 2022- 2023 ఆర్థిక సం సవరణ , 2023- 2024 ఆర్థిక సం అంచనా బడ్జెట్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి , మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ,మున్సిపాలిటీ కమిషనర్ నర్సింహా వైస్ చైర్మన్ బాబర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలో జరి గిన పలు అభివృద్ధి పనుల బడ్జెట్ పై కౌన్సిల్ లో జరిగిన బడ్జెట్‌పై కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహా, కౌన్సిలర్లు , కో అప్షన్ మెంబెర్స్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతుల హర్షం



నవతెలంగాణ - మాగనూర్

మక్తల్ బీఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి నాలుగు గ్రామాల రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని నేరడగం గ్రామంలో సంఘం బండ రిజర్వాయర్ లో లెవెల్ కెనాల్ పెద్ద కాలువ బీమా ప్రాజెక్ట్ కాల్వలో మొలచిన చెట్లను తొలగించడానికి టెంకాయ కొట్టి హిటాచీతో పనులు ప్రారంభించారు. సంఘం బండ బీమా ప్రాజెక్ట్ క్రింది భాగం కాల్వలో మొలసిన చెట్లను , మొక్కలను, ఆపును ఇతరత్రా చెట్ల వల్ల నీళ్ల రావడంలేదని రైతులంతా ఆవేదన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విదితమే. నేరడగం, వర్క్ ర్, నేరడగం దొడ్డి, తాళం కేరి, కొత్తపల్లి, గ్రామాల రైతులకు కాలువ నీళ్ల అందక వేసుకున్న పంటలు వట్టిపో తున్నాయని ప్రజా ప్రతినిధులకు తెలిపిన పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై మక్తల్ బీఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి కి విషయం తెలపగా వెం టనే వర్కటం స్పందించి స్పాట్‌కు వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను తెలుసుకొని కాల్వలో పెరిగిన మొక్కలను తొలగించుటకు పనులు మొద లుపెట్టి నాలుగు గ్రామాల రైతులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం హిటాచీ ద్వారా పనులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరి ష్కరించే నాయకునికి టికెట్ ఇవ్వాలని భవిష్యత్‌లో వర్కటం జగన్నాథ్‌రెడ్డికి అండగా ఉంటామని తెలిపారు.

పౌరుల హక్కులపై అవగాహన



నవతెలంగాణ - ఊట్కూర్

సివిల్ రైట్స్ డే కార్యక్రమం సందర్భంగా రెవెన్యూ ,పోలీస్ శాఖ అధికారులు ఆధ్వర్యంలో మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో పౌరుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో ఎలాంటి మూఢనమ్మకాలు లేకుండా, కులమాత వర్గ బేధాలు లేకుండా అందరూ సమానమే అని,ప్రభుత్వ ఆస్తులు అందరికీ సమానంగా వర్తిస్తాయని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భిన్నత్వంలో ఏకాంత్వంగా జీవించాలని సూచించారు. సమస్యలను చట్టం ప్రకారం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి , ఆర్‌ఐ రామేశ్వరి, పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ లీడర్‌పై హత్యాయత్నం

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని నీలహళ్లి గ్రామంలో బీజేపీ లీడర్ రామన్ గౌడ్ పై బీఆర్ఎస్‌కి చెందిన గోవిందు హత్యాయత్నం చేసిన ఘటన గురువారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకున్నది. రామన్ గౌడు భార్య, కొడుకుల వివరాల మేరకు...ఇంటి దగ్గర ఉన్న రామన్ గౌడ్ ను బీఆర్ఎస్ లీడర్ గోవిందు వచ్చి మందు తాగి వద్దామంటూ తీసుకెళ్లిన పది నిమిషాలకే మధ్యం మత్తులో గోడ్డలితో విచక్షణ రహితంగా దాడి చేశారు. పరిస్థితి విషమంగా ఉన్నది. రోజురోజుకు ధరూర్ మండలంలో బీఆర్ఎస్ లీడర్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వాపోయారు.

ముస్లిలకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - ఆత్మకూరు

రంజాన్ పండుగ సందర్భంగా మస్తదే సయ్యదియా (చిన్న మసీదు)లో ముస్లిం సోదరులకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చిన అమ్మ హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అనిల్ కుమార్‌ని సమాజ సేవకు కృషి చేసినందుకు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు కమరుద్దీన్, మహమూద్, జబ్బార్, అబ్దుల్ ఖలీద్, యువకులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు

• సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానుయేల్



ధరూర్ : మద్యం తాగి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సాయుదా దళ డి.ఎస్.పీ ఇమ్మానుయేల్ హెచ్చరించారు. గద్వాల జిల్లా ఎస్పీ సృజన ఆదేశాల మేరకు.. శుక్రవారం గద్వాల జిల్లాలోని వివిధ మండలాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందికి గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో సాయుదా దళ డీఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే భవిష్యత్‌లో చాలా కష్టాలు ఎదుర్కోవాలసి ఉంటుందని అన్నారు. కోర్టులో ప్రతి కేసూ నమోదవుతుందని, జైలుకు వెళ్తే ఉద్యోగాలు పోతాయని సూచించారు. విద్యార్థులు, యువకులకు ఉద్యోగాలకి, విదేశాలకి వెళ్లాల్సి వస్తే ఈ కేసులు అడ్డొస్తాయని అన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే లైసెన్స్ తాత్కాలికంగా రద్దు అవుతుందని పేర్కొన్నారు. కేసు తీవ్రతను బట్టి శాశ్వతంగా కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయని ఇకపై తాగి డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై నిర్వహించారు. వాహనం నడిపే వ్యక్తి విధిగా డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్, కారు నడిపేప్పుడు సీట్ బెల్ట్‌లను తప్పనిసరిగా ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలను నడిపి ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులు శిక్షార్హులవుతారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వారితోపాటు ఇతరుల జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

' బహుజనులు చైతన్యం కావాలి '



ధరూర్ /గట్టు : గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర శుక్రవారం నాటితో 15వ రోజుకు చేరుకుంది. ధరూర్ మండలంలోని అల్వాల్ పాడు, కె.టి.దొడ్డి మండలంలోని మైలగడ్డ, రంగాపురం, బస్వాపురం, వరకు పాదయాత్ర కొనసాగింది. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత గట్టు మండలంలోని తుమ్మలచెర్వు,నల్లగట్టుతండా, వావిలకుంట తండా, బింగిదొడ్డి తండా,ఆలూరు గ్రామం వరకు పాదయాత్ర కొనసాగింది. నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌కి గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకం దిద్ది హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం మహిళలు రంజిత్ కుమార్‌కు రాఖీ కట్టి పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు. రంగాపురం గ్రామ శివారులోని కూలీ రైతులతో కాసేపు గొంగళ్ల రంజిత్ కుమార్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మలచెర్వు ,ఆలూరు గ్రామానికి చేరుకోగా గ్రామస్తులు పెద్ద ఎత్తున డోళ్ల దరువులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలూరు గ్రామస్తులు పునరావాస గ్రామమైనటువంటి తమ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఇప్పటిదాకా గుడి లేక, బొడ్రాయి లేక, వ్యవసాయ పొలాలకు దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు గొంగళ్ల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ర్యాలంపాడు రిజర్వాయర్ కోసం తమ ఊరినీ, పొలాలను త్యాగం చేసినటువంటి ఆలూరు గ్రామస్తులకు అన్యాయం చేయడం తగదని అన్నారు. కేవలం నాయకులు తమ స్వార్ధ రాజకీయాల కోసం గ్రామాన్ని బలి చేస్తున్నారని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు.

15వ రోజు గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర శుక్రవారం .బస్వాపురం, తుమ్మలచెర్వు,. నల్లగట్టు తండా, వావిలకుంటతండా,. బింగిదొడ్డి తండా ఆలూరు గ్రామంవరకు కొనసాగింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా తుమ్మలచెరువు గ్రామంలోని మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకం దిద్దీ హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం మహిళలు రంజిత్ కుమార్ కు రాఖీ కట్టిపాదయాత్ర విజయవంతం కావాలని కోరారు.రంగాపురం గ్రామ శివారులోని కూలీ రైతులతో కాసేపు గొంగళ్ల రంజిత్ కుమార్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ,ఆలూరు గ్రామానికి చేరుకోగా గ్రామస్తులు పెద్ద ఎత్తున డోళ్ల దరువులతో ఘనస్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,రంగస్వామి, పరుషరాముడు,గట్టు మండల నాయకులు ఆలూరు వెంకట్రాములు, జమ్మన్న, రఘుపతి,నర్సింహులు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,కార్యదర్శి తిమ్మప్ప,కె.టి. మండల నాయకులు అంజి,భీమన్ గౌడ్,ఏసు, హనుమంతు రెడ్డి,రాము,దస్తగిరి గౌడ్,ఎల్లేష్, ఉపేంద్ర, రమేష్,గోపాల్, బాస్ అంజి,చిన్న రాముడు ,లక్ష్మన్న, తిమ్మప్ప, ఆశన్న,నేతన్న,భూపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



ధన్వాడ : మండల కేంద్రంలోని ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరాఫ్ నాగరాజు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత, అభివృద్ధి కోసం నారాయణపేట జిల్లా ముదిరాజులందరూ ఒక తాటిపైకి రావాలని కోరారు. అందరి ఐక్యతతో ముందుకు వెళితే ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీఏ రిజర్వేషన్‌ను సాధించుకోవచ్చని తెలిపారు. నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌని శ్రీనివాసులు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మారుతి ముదిరాజ్, పటేల్ శ్రీనివాసులు , సంద చిన్న నర్సిములు,ఉపాధ్యక్షులు మాజీ అధ్యక్షులు నీరటి వెంకటయ్య , నీరటి రామచంద్రయ్య , మాజీ కార్యదర్శి నీరటి నారాయణ , మాజీ డైరెక్టర్లు ఎలిగండ్ల కాశిమన్న , పోలపోల్ల వెంకటేష్, ములింటి రామాంజనేయులు , ఎలిగండ్ల వెంకటేష్ , మంత్రోనిపల్లి సర్పంచ్ వెంకట్ స్వామి , చంద్రనోల్ల రాజు , యంనోని పల్లి కావలి సచిన్ , మందిపల్లి అధ్యక్ష కార్యదర్శులు బడుగు దేవేంద్రప్ప, కాశప్ప , మరాటి నారాయణ, గువ్వలపల్లి వెంకట్రాములు, హన్మాన్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు గాల నారాయణ , గాల మోహన్, గాల వెంకట్రాములు, మాణిక్యాల బాలయ్య , సంద లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర భజన పోటీల విజేత రాయినిపల్లి

నవతెలంగాణ - పెబ్బేరు

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర భజన పోటీల లో పానగల్ మండలం రాయింపల్లి భజన గ్రూపు విజేతగా నిలిచింది అని సర్పంచ్ గోవింద నాయుడు తెలిపారు. 30 రోజు సాయంత్రం 4.గం.కు ప్రారంభించి తేది అర్ధరాత్రి 2'00 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి భజన పోటీలకు మొత్తం 11 భజన బృందాలు పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర భజన పోటీల కార్యక్రమంలో పాల్గొని మొదటి బహుమతి పోందినది రాయినిపల్లి గ్రామం పానుగల్ మండలం 25.000వేల రూపాయలు గెలుపొందారు. మొదటి బహుమతి దాతా ఎన్ గోవిందు నాయుడు సర్పంచ్, కోంకలి నరసింహ రెండోవ బహుమతి 20.000రూ. శంకరాపురం గ్రామం అనంతపురం జిల్లా గెలుపొందారు. రెండవ బహుమతి దాత సత్యం అండ్ అశోక్ బ్రదర్స్ పెద్దపల్లి, మూడోవ బహుమతి పర్దీపురం గ్రామం ఐజ మండలం జోగులమ్మ గద్వాల జిల్లావారు మూడవ బహుమతి దాతా రాజు అగ్రో కెమికల్స్ ఎర్రవల్లి చౌరస్తా, నాలుగో బహుమతి 12.000 రూపాయలు నక్కలపల్లి గ్రామం ఇటిక్యాల మండలం జోగులాంబ గద్వాల జిల్లావారు నాలుగో బహుమతి దాత మఠం శివకుమార్ పెబ్బేర్ శివఅగ్రో కెమికల్స్, ఐదో బహుమతి 10.000రూ కూచువారిపల్లి గ్రామం అనంతపురం జిల్లావారు బహుమతి దాత ఎన్ రాధాకృష్ణ నాయుడు పెంచికలపాడు గ్రామం బహుమతులు అందుకోవడం జరిగింది. ఇట్టి పోటీలకు న్యాయ నిర్ణేతలు తదితరులు పాల్గొన్నారని సర్పంచ్ తెలిపారు.

మాదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

తెలంగాణలోని మాదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలని మాదాసి కురువ మదారి కురువ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజినేపల్లి మండలంలోని కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన దీక్షచేపట్టారు.ఇందులో భాగంగా బిజినేపల్లి మండలం కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కురువ' అని తప్పుడు కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన వారందరికీ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం 1268 ప్రకారం మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. మాదాసి కురువలకు గతంలో తప్పుడు కుల పత్రాలు అందించారని, వారికి ప్రభుత్వం జారీ చేసిన మెమో 1268 ప్రకారం మదాసి కురువలకు ఎస్సీ కుల పత్రాలు జారీ చేయాలన్నారు. గత ఎన్నికలలో సీఎం కేసీఆర్ తో పాటు మక్తల్ వచ్చిన కేటీఆర్ సైతం మదాసి కురువలు కుల పత్రాల సమస్యల చాలా న్యాయమైనదని సానుకూలంగా స్పందించారు. కానీ ఇప్పటివరకు ఆ అంశం పట్ల చలనం లేదన్నారు. వెంటనే ఎస్సీ సర్టిఫికెట్లు అందించకపోతే రాబోయే ఎన్నికలలో పెద్ద ఎత్తున ఉన్న మాదాసి కురువ కులస్తులు తమ ఓటు రూపంలో సత్తా చాటుతారని హెచ్చరించారు. మదాసి కురువలు చేపట్టిన ఈ నిరసన దీక్షకు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జి దిలీప్ ఆచారి, నాగర్ కర్నూల్ జిల్లా బీఎస్పీ ఇంచార్జి అంతటి నాగన్న, బీఎస్పీ మండల ఇంచార్జి రామచందర్, బీవీఫ్ జిల్లా కన్వీనర్‌లు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మదాసి కురువ సంఘం రాష్ట్ర కోశాధికారిశ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు బాలరాజు, సంయుక్త కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు పోతుల మల్లేష్, బెన్నీ వెంకటేష్, ధర్మయ్య, పర్వతాలు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బందల విష్ణు,వీరయ్య, ఒరే మల్లయ్య, శ్రీనివాసులు,ఈదన్న, గుడ్లనర్వ పర్వతాలు, శ్రీశైలం, పెద్ద మల్లయ్య, వసుపరి రాము లక్ష్మీనారాయణ మదాసి కురువ కులస్తులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయితీ భవనానికి భూమి పూజ

పెద్దపతపల్లి : నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం భూమిపూజ చేసిన గ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి కాను ఎన్ ఆర్ ఈజీఎస్ నిదుర నుంచి అంచనా22 లక్షలు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశేషు, ఉప సర్పంచ్ మశన్న, ,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,గడ్డిగోపుల ఎల్లయ్య, ,కోలాటం మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన,యోగాలతో మెరుగైన ఆరోగ్యం

నవతెలంగాణ - కందనూలు

చిరు ధాన్యాలు, ధ్యాన, యోగాలతో మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడతాయని ఐసీడీఎస్ అధ్యర్యంలో అంగన్వాడీ టీచర్ ల కొరకు రెండు రోజుల మోటివేషన్ శిక్షణ శిబిరను ఉద్దేశించి నాగర్ కర్నూల్ ఐసిడిఎస్ డి.డబ్ల్యు ఓ వెంకటలక్ష్మి అన్నారు. అంగన్వాడి టీచర్లు మోటివేషన్ క్లాసులు విని ఆచరించాలని దీనివల్ల మన శరీరం బాగుంటుంది అని ఇటువంటి శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని మీరు నేర్చుకొని, ఇతరులకు నేర్పించాలని అన్నారు. పనిచేస్తున్నామని అంగన్వాడి టీచర్లకు రెండు రోజులు శిక్షణా శిబిరం నిర్వహించడం సాయి గార్డెన్స్ లో జరుగుతుందని తెలియచేశారు. చిరుధాన్యాలతో మరియు యోగాతో ఆరోగ్యం బాగు చేసుకోవచ్చని మోటివేటర్ మాస్టారు హనుమంత్ రెడ్డి అన్నారు. మీరు ప్రతిరోజు యోగా వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యం బాగుంటుందని హాస్పిటల్ కి వెళ్లే పరిస్థితి రాదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ డీ డబ్ల్యు వెంకటలక్ష్మి, ఐసిపిఎస్ జిల్లా అధ్యక్షుడు న్యూట్రిషన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్ లక్ష్మణరావు, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జివి రామకృష్ణ, సఖి సెంటర్ సునీత గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈఓ పీఆర్‌డీగా వెంకటేశ్వర రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిషత్ కార్యాల యంలో నూతనంగా ఈ ఓ పీఆర్డీ గా వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నర్వ మండలంలో పనిచేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి ఊట్కూర్ మండలానికి బదిలీ కాగా ఊట్కూర్ మండలానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి నర్వ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఈ ఓ పీ ఆర్‌డీ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పంచాయత్ కార్యద ర్శులు గ్రామాలకు వెళ్లే సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచిం చారు. మండలంలో తిరిగి గ్రామాలు పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. పనుల్లో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.

మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లను పెంచాలి

నవతెలంగాణ - ఊట్కూర్

మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లను పెంచాలని కోరుతూ శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కాళప్పకు ముస్లింలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏడు యూనిట్‌లో మంజూరయ్యాయని, వీటికి 414 మంది చేసుకున్నారని దరఖాస్తు పేర్కొన్నారు. మండలంలో మైనార్టీ కార్పొరేషన్ కింద 400 యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రేపు కార్మిక నాయకుడి సంస్మరణ సభ

నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనం నందు అఖిలపక్ష నాయకుల అధ్వర్యంలో బాల గోపాల్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు కార్మిక నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర, జోగులాంబ గద్వాల జిల్లా సాధనకై, అఖిలపక్ష నాయకులను ఉత్సాహ పరుస్తూ నడిగడ్డ కార్మిక సంఘాల గుండె చప్పుడు బాల గోపాల్ రెడ్డి మృతి చెందాడు. ఆయనను నడిగడ్డ ప్రజానీకం స్మరిస్తూ ఏప్రిల్ 2 న ఆదివారం సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ కార్మిక, కర్షక, ప్రజా ,విద్యార్థి,అఖిలపక్ష పార్టీలు, ఉద్యోగ ఇతర సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని సంస్మరణ సభ విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని మండలంలోని పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పదో తరగతి జీవితంలో తొలిమెట్టుగా భావించాలని అన్నారు. నేటితో విద్యార్థులు పాఠశాల విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు తలిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు . విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకొస్తారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆట పాటలతో, నృత్యాలతో, ఉపన్యాసలతో,సాంస్కృతిక కార్యక్ర మాలతో విద్యార్థులు తమనైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

మహిళ అదృశం.. కేసు నమోదు

నవతెలంగాణ - ఊట్కూర్

మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలోని ఓబ్లా పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రాములు తెలిపిన వివరాలు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని ఓ బ్లాపూర్ గ్రామానికి చెందిన మాల అనిత ఈ నెల 30 సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయింది. ఇంట్లో వాళ్లు ఈ రామాలయం సందర్భంగా గుడికి వెళ్లి ఉండొచ్చని ఆ నుకున్నారు కానీ రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల దగ్గర వెతికిన ఎక్కడ ఆచూకీ దొరకలేదని తెలిపారు. త ల్లి మాల రాజేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా గంగిమంతొడ్డి



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉత్తమ గ్రామపంచాయతీ మూడో స్థానంలో గంగిమన్దొడ్డి గ్రామంగా గెలిచింది గట్టు మండలంలోని 29 గ్రామపంచాయతీలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలోని మొదటి స్థానం గెలిచింది వారికి రాష్ట్ర స్థాయి లో ఎస్ పీ 23 ఫంక్షన్ శనివారం హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి సర్పంచ్. దీని కోసం రాష్ట్ర స్థాయి ఎంపికైన జీపీ పీఎస్ పాటు జిల్లా స్థాయి అవార్డు గ్రహీత 27 మంది సర్పంచ్ లను ఆహ్వానించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొనడానికి 27 జిల్లా స్థాయి అవార్డు గ్రహీత సర్పంచ్‌లకు తెలియజేయవలసిందిగా మీరు అభ్యర్థించబడ్డారు. డీజే టీఎస్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం. బయలుదేరారు

కంపచెట్ల తొలగింపు

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కంప చెట్లను స్థానిక ఎస్సై రామన్ గౌడ్ జేసీబీతో తొలగించారు. వీపనగండ్ల నుంచి సంగినేనిపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల కంపచెట్లను తొలగించారు. వాహనదారులు,ప్రజలకు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జేసీబీ సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఆన్‌లైన్ మోసానికి గురైన వ్యక్తి

నవ తెలంగాణ -ఊట్కూర్

మండలం అవుసలోనిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి లోన్ గురించి తన మొబైల్ లోని ప్లే స్టోర్లో స్మార్ట్ లింక్ లోన్ యాప్ డౌన్లోడ్ చేసి లోన్ పొందాలని చూశారు. అందులో వారు రూ. 1 లక్ష రూపాయల లోను ఆఫర్ చేయగా తన యొక్క పర్సనల్ డీటెయిల్స్ అయినా ఆధార్, పాన్ ,బ్యాంక్ డీటెయిల్స్ అప్లోడ్ చేశారు. తర్వాత తనకు లక్ష రూపాయల లోన్ శాంక్షన్ అయినట్టు మెసేజ్ వచ్చింది. లక్ష రూపాయలను విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా మీ అకౌంట్ నెంబర్ తప్పుగా ఉంది కస్టమర్ కేర్ సపోర్ట్ ను సంప్రదించండని వాట్సప్‌లో చాట్ చేశాడు. అకౌంట్ నెంబర్ కరెక్షన్ కొరకు మీరు ఫీజు కట్టాలని చెప్పి క్యూఆర్ కోడ్ పంపి ఆయన ద్వారా 7000 తీసుకున్నారు. తర్వాత అదనంగా 20000 అడగగా ఆయనకు సందేహం వచ్చి నేను పంపిన మొత్తం నాకు తిరిగి పంపియండి నాకు లోన్ అవసరం లేదంటే వారి నుండి ఎటువంటి సమాధానం రాకపోయేసరికి మోసపోయానని గ్రహించారు. వెంబడే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ అయినా 1930కు కాల్ చేసి కంప్లైంట్ చేయగా ఆయన పంపించిన 7000 రూపాయల అమౌంట్ ని హోల్డ్ చేసి వాటి సమాచారాన్ని ఉట్కూరు పోలీస్ స్టేషన్ పంపినారు దానిపై వెంకటేష్ ద్వారా దరఖాస్తు తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై రాములు తెలిపారు. ప్రతిరోజు ఇలాంటి మోసాలు ఎన్నో జరుగుతున్నాయని చెప్పి ఉట్కూరు పోలీస్ సిబ్బంది అవేర్నెస్ ప్రోగ్రాం కల్పిస్తూ ఉన్నారు. అయినా కూడా ఇదే తరహా ప్రజలు మోసపోతున్నారు. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమాచారం కావాలన్నా పోలీస్ సిబ్బందికి అడిగి తెలుసుకోవాలన్నారు. ఇలాంటి నేరాలు జరిగినప్పుడు 1930కు కాల్ చేసి కంప్లైంట్ ని నమోదు చేసుకోవచ్చని తెలిపారు.